# సిద్ధిపేట టైమ్స్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 339 తెలంగాణ ఆదివారం 18-05 - 2025 ఎడిటర్; మాడురి శ్రీరామ్ పేజీలు : 8 వెల రూ.3/-


## త్వరలో కొత్త రూ.20 కరెన్సీ నోట్లు

ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్
సంజరు మల్హోత్రా సంతకం



న్యూఢిల్లీ: మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ కింద త్వరలో కొత్త రూ.20 డినామినేషన్ నోట్లను విడుదల చేయనున్నట్టు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) ప్రకటించింది. ఈ నోట్లపై ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ సంజరు మల్హోత్రా సంతకం ఉంటుంది. రాబోయే రూ.20 నోట్ల డిజైన్, ఫీచర్లు మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్ కింద ప్రస్తుతం చెలామణిలో ఉన్న నోట్ల మాదిరిగానే ఉంటాయని సెంట్రల్ బ్యాంక్ స్పష్టం చేసింది.

## సీఎం రేవంత్ తో ప్రొ.అభిజిత్ బెనర్జీ భేటీ



ఆర్థిక శాస్త్ర నిపుణుడు, ఆర్థశాస్త్రంలో నోబెల్ బహుమతి గ్రహీత ప్రొ.అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. 2లో



## ఆర్థిక క్రమ శిక్షణ ఆడబిడ్డల సొంతం

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- దేశాన్ని గెలిపించే శక్తి మహిళకు ఉంది
- మాజీ ప్రధాని ఇందిరమ్మ ఎప్పుడో నిరూపించారు
- జేఆర్సీ కన్వెన్షన్‌లో వి హబ్ విమెన్ యాక్సిలరేషన్ సదస్సు
- మహిళలకు సాటిలేదన్న సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : దేశంలో రూ.16 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు అప్పు ఇస్తే ఎగ్గొట్టి దేశం విడిచి వెళ్లారని, కానీ ఆడబిడ్డలకు అప్పు ఇస్తే.. ఒక్క రూపాయి ఎగ్గొట్టకుండా వడ్డీతో సహా చెల్లిస్తున్నారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆర్థిక క్రమశిక్షణ తమ ఆడబిడ్డల సొంతం అని అన్నారు. 2లో



## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తా : కిషన్ రెడ్డి

హైదరాబాద్,: ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు ఉంటాయని.. అభివృద్ధి పనుల్లో మాత్రం పార్టీలకు అతీతంగా ప్రజల కోసం పని చేస్తామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 2లో



## సమస్యలు పరిష్కరించాలి

ఖమ్మం నగరపాలక సంస్థ ఎదుట సీపీఐ(ఎం) భారీ ధర్నా
- వేలాదిగా దరఖాస్తుల సమర్పణ
- సంక్షేమం, అభివృద్ధి ఫలాల కోసం డిమాండ్
- కార్పొరేషన్ ? అధికారులకు సీపీఐ(ఎం) విజ్ఞప్తి
- సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం : పోతినేని

–ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి తమ సమస్యలు పరిష్కరించాలంటూ వివిధ పథకాల దరఖాస్తు దారులు శనివారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు.

## రవాణాశాఖ బలోపేతానికి కృషి

- పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈవీ వాహనాల పెంపు : మంత్రి పొన్నం ప్రభాకర్
- పంజాగుట్ట నుంచి హైదరాబాద్ కలెక్టరేట్ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం



బంజారాహిల్స్: ప్రభుత్వం రవాణాశాఖ బలోపేతానికి కృషి చేస్తోందని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈవీ వాహనాల సంఖ్య 2లో



## విదేశాలకు అఖిలపక్ష బృందాలు

- ఏడు గురి పేర్లతో కేంద్రం ప్రకటన
- ప్రపంచానికి ఆపరేషన్ సిందూర్ సందేశం
- ఈనెల 22 నుంచి జూన్ మొదటి వారం వరకు పర్యటన
- కాంగ్రెస్ పంపిన జాబితాలో పేరు లేకున్నాశశిథరూర్‌ను ఎంపిక చేసిన కేంద్రం

న్యూఢిల్లీ బ్యూరో:ఆపరేషన్ సిందూర్ సందేశాన్ని ప్రపంచ దేశాలకు తీసుకెళ్లేందుకు, పాకిస్తాన్ కుట్రలను వివరించేందుకు దేశంలోని రాజకీయ పార్టీల నేతలతో కూడిన ఏడు అఖిలపక్ష బృందాలు విదేశాల్లో పర్యటించనున్నాయి. 2లో

## 20మంది మావోయిస్టుల అరెస్ట్



- భారీగా ఆయుధాలు స్వాధీనం
- ఎస్పీ సమక్షంలో మరో 8మంది లొంగుబాటు 2లో

ములుగు:ములుగు పోలీసులు 20మంది మావోయిస్టులను అరెస్టు చేశారు. వారి నుంచి భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ సమక్షంలో మరో 8మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు.



## వర్షాల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి : సీఎండి బలరామ్

రోజుకు 2.2 లక్షల టన్నులబొగ్గు ఉత్పత్తి,
2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలి.

వర్షాకాలం సమీపిస్తూన్న నేపథ్యంలో సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణాకు అంతరాయం కలగకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్. బలరామ్ అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లను కోరారు. 2లో

# ఆర్థిక క్రమ శిక్షణ ఆడబిడ్డల స్వంతం : సీఎం రేవంత్

హైదరాబాద్ : దేశంలో రూ.16 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు అప్పు ఇస్తే ఎగ్గొట్టి దేశం విడిచి వెళ్లారని, కానీ ఆడబిడ్డలకు అప్పు ఇస్తే.. ఒక్క రూపాయి ఎగ్గొట్టకుండా వడ్డీతో సహా చెల్లిస్తున్నారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆర్థిక క్రమశిక్షణ తమ ఆడబిడ్డల సొంతం అని అన్నారు. ఫిల్మ్ నగర్ లోని జెఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ఇవాళ జరిగిన వి హబ్ విమెన్? యాక్సిలరేషన్ ప్రోగ్రాంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఇప్పటికే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని మహిళలకు అప్పగించామని అంటూ వారు సమర్థవంతంగా నిర్వహిస్తే అవసరమైతే మరో వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

దేశాన్ని గెలిపించిన శక్తి మహిళా శక్తిదని రేవంత్ ప్రశంసించారు. ఇండియా, చైనా యుద్ధం జరిగినపుడు, 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం జరిగిన సమయంలో ఇందిరమ్మ మహిళా శక్తిని ప్రపంచానికి చాటారని గుర్తుచేశారు. మహిళా శక్తిని కాంగ్రెస్ ఎప్పుడూ తక్కువ అంచనా వేయలేదని చెప్పారు. మహిళా శక్తి దేశానికి అండ అని నిరూపించిన ఘనత కాంగ్రెస్‌దని ఉద్ఘాటించారు రేవంత్ రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తికి చేయూతనిచ్చే చాలా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. కోటి మంది



మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి మహిళలకు ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నజరానా అందించారని గుర్తుచేశారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ లాభాల బాటలో నడుస్తోందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ఆడబిడ్డలకు అప్పగించామని సీఎం తెలిపారు. ఇక స్వయం సహాయక సంఘాల మహిళలు ఉత్పత్తి చేసిన వాటినే రాష్ట్రానికి వచ్చే అతిథులకు బహుమతులుగా అందిస్తున్నామని గుర్తు చేశారు. ఆడబిడ్డలను ప్రోత్సహించడమే తమ ప్రభుత్వ విధానమన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చేందుకు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కోటి మంది



మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం'అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**దేశానికి మహిళలు ఆదర్శం**

%'విద్యార్థుల యునిఫార్మ్ కుట్టుపనిని మహిళా సంఘాలకు అప్పగించి వారికి భరోసా కల్పించామని పేర్కొన్నారు రేవంత్ రెడ్డి. వ్యాపారంలో మహిళలను ప్రోత్సహిస్తున్నామని పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాలు వారికే అప్పగిస్తున్నామన్నారు.. అదానీ, అంబానీలకు పరిమితమైన వ్యాపారాలను మహిళలు చేసేలా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. శిల్పారామంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు స్టాల్స్‌ను కేటాయించామని వెల్లడించారు.. ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా పురోగతి సాధిస్తుందని తాను నమ్ముతున్నానని అన్నారు.

## సీఎం రేవంత్ తో ప్రొ.అభిజిత్ బెనర్జీ భేటీ !

ఆర్థిక శాస్త్ర నిపుణుడు, ఆర్థశాస్త్రంలో నోబెల్ బహుమతి గ్రహీత ప్రొ.అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన ఈ భేటీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ప్రభుత్వం తీసుకున్న చర్యలు వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో, రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాలను సాధించడానికి చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో కూడిన తెలంగాణ రైజింగ్ అడ్వైజరీ కౌన్సిల్‌లో పాల్గొనమని ముఖ్యమంత్రి బెనర్జీని ఆహ్వానించారు. కాగా, సీఎం ఆహ్వానం మేరకు తెలంగాణ రైజింగ్ అడ్వైజరీ కౌన్సిల్‌లో సలహాదారుగా పాల్గొనడానికి బెనర్జీ అంగీకరించారు.

రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలను సృష్టించే అంశంపై చర్చిస్తూ, సాంప్రదాయ నైపుణ్యాలు, ఆధునిక డిజైన్, మార్కెటింగ్, సోషల్ మీడియా టెక్నాలజీ వినియోగంలో ప్రత్యేకత కలిగిన స్వల్పకాలిక కోర్సులను సృష్టించాల్సిన అవసరం ఉందని ప్రొఫెసర్ బెనర్జీ అభిప్రాయపడ్డారు.

సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# విదేశాలకు అఖిలపక్ష బృందాలు

న్యూఢిల్లీ బ్యూరో:ఆపరేషన్ సిందూర్ సందేశాన్ని ప్రపంచ దేశాలకు తీసుకెళ్లేందుకు, పాకిస్తాన్ కుట్రలను వివరించేందుకు దేశంలోని రాజకీయ పార్టీల నేతలతో కూడిన ఏడు అఖిలపక్ష బృందాలు విదేశాల్లో పర్యటించనున్నాయి. ఆ ప్రతినిధుల బృందాలకు నాయకత్వం వహించే ఏడుగురు ఎంపీల పేర్లను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శనివారం అధికారికంగా ప్రకటించింది. ఎంపీలు శశిథరూర్ (కాంగ్రెస్), రవిశంకర్ ప్రసాద్ (బీజేపీ), బైజయంత్ పాండా (బీజేపీ) సంజరు కుమార్ ఝా(జేడీయూ), కనిమొళి (డీఎంకే), సుప్రియా సూలే (ఎన్‌సీపీ -సీపీ), శ్రీకాంత్ శిండే (శివసేన) విదేశాల్లో భారత బందాలకు నాయకత్వం వహించనున్నట్టు కేంద్రం వెల్లడించింది. వీరి నేతత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏడు బృందాలు పది రోజుల వ్యవధిలో ఐదు దేశాలకు వెళ్తాయి. మే 22న ఈ బందాలు బయలుదేరి, జూన్ మొదటి వారంలో తిరిగి వస్తాయి. ఆరు నుంచి ఏడుగురు ఎంపీలు ఉన్న ప్రతి ప్రతినిధి బృందం నాలుగు నుంచి ఐదు దేశాలను సందర్శించవచ్చు అని వర్గాలు తెలిపాయి.అమెరికా ప్రతినిధి బృందానికి శశిథరూర్, రష్యా ప్రతినిధి బృందానికి కనిమొళి, సౌత్ ఆఫ్రికా (ఒమన్, కెన్యా, దక్షిణాఫ్రికా, ఈజిప్ట్) ప్రతినిధి బృందానికి సుప్రియా సూలే, ఆఫ్రికా ప్రతినిధి బృందానికి శ్రీకాంత్ షిండే, గల్ఫ్ దేశాల (సౌదీ అరేబియా, కువైట్, బర్మన్, అల్జీరియా)కు రవి శంకర్ ప్రసాద్, జపాన్ సింగపూర్, దక్షిణ కొరియా, మలేషియా, ఇండోనేషియాకు సంజరు కుమార్ ఝా నేతృత్వం వహిస్తారు. అమెరికా ప్రతినిధి బృందానికి శశిథరూర్ నాయకత్వం వహించనుండగా బృందంలో శాంభవి చౌదరి, సర్ఫరాజ్ అహ్మద్, సుదీప్ బందోపాధ్యారు, హరీష్ బాలయోగి, శశాంక్ మణి ప్రతిపాఠి, భువనేశ్వర్ కలిత, మిలంద్ దేవర ఉన్నారు.

కాంగ్రెస్ పంపిన జాబితాలో శశిథరూర్ పేరు లేకపోయినా అనూహ్యంగా ఆయనను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ ఎక్స్ వేదికగా తెలిపారు. ప్రభుత్వం "దుర్మార్గపు మనస్తత్వం"తో "గేమ్స్ ఆడుతోందని" ఆయన ఆరోపించారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌తో మాట్లాడినట్టుచెప్పారు. పాక్ ఉగ్రవాదంపై భారత్ వైఖరిని ప్రపంచదేశాలకు వివరించేందుకు విదేశాలకు పంపే ప్రతినిధుల బృందాలకు నలుగురు ఎంపీల పేర్లను ప్రతిపాదించాలని కోరినట్టు చెప్పారు. ఆయన విజ్ఞప్తి మేరకు శుక్రవారం మధ్యాహ్నం కాంగ్రెస్ పార్టీ ఆనంద్ శర్మ, గౌరవ్ గొగోరు, సయ్యద్ నసీర్ హుస్సేన్, రాజ బ్రార్ పేర్లను పంపినట్టు చెప్పారు. కాంగ్రెస్ పంపిన ప్రతిపాదనలో థరూర్ పేరు లేదని వెల్లడించారు. అయితే, కేంద్రం అనూహ్యంగా ఆయన్ని ఎంపిక చేసిందంటూ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.

# 20మంది మావోయిస్టుల అరెస్ట్

ములుగు:ములుగు పోలీసులు 20మంది మావోయిస్టులను అరెస్టు చేశారు. వారి నుంచి భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ సమక్షంలో మరో 8మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు. వారందరినీ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ శబరీష్ విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ శబరీష్ మాట్లాడుతూ.. ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల సమీపంలో గల వెంకటాపురం, వాజేడు, పెరూరు పోలీస్ స్టేషన్ పరిధుల్లో గల కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో భారీ ఆపరేషన్ నిర్వహించి 20మంది మావోయిస్టులను అరెస్టు చేసినట్టు తెలిపారు. ఐఎన్‌ఎస్ ఏఎస్, ఎస్‌ఎల్‌ఆర్ 303 వంటి ఆయుధాలు, గ్రెనేడ్లు, బుల్లెట్లు, కమ్యూనికేషన్ పరికరాలు, డిజిటల్ డేటా సామాగ్రి స్వాధీనం చేసుకున్నామన్నారు. మావోయిస్టులు అటవీ ప్రాంతం లో ఐఈడీలు అమర్చి ప్రజలను అడ్డుకునే ప్రయత్నాలు చేయడంపై పోలీసుల నిఘా పెంచి, సీఆర్‌పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులతో కలిసి కూంబింగ్ చేపట్టామన్నారు. ఈ క్రమంలో మావోయిస్టులు చిన్న చిన్న గ్రూపులుగా విడిపోయి పారిపోతున్నట్టు సమాచారం అందడంతో మూడు విడతలుగా మావోయిస్టులను అరెస్టు చేసినట్టు చెప్పారు. అందులో భాగంగా మే 16న వెంకటాపురం వద్ద ఆరుగురు మావోయిస్టులు అరెస్టు కాగా, 17న ఉదయం వాజేడు మురుమూరు అటవీ ప్రాంతంలో ఏడుగురు, కనాయిగూడం, గంగారం గుత్తికోయ గ్రామ సమీపంలో ఏడు గురు మావోయిస్టులను అరెస్టు వివరించారు. ఈ 20మందిలో డివిజన్ కమిటీ సభ్యుడు(డివిసి) ఒకరు, ఏరియా కమిటీ సభ్యులు (ఏసీఎం) ఐదుగురు, పార్టీ సభ్యులు (పిఎం) పద్నాలుగు మంది ఉన్నారని, వీరంతా గతంలో పలు తీవ్రమైన నేరాల్లో పాల్గొన్నట్టు వెల్లడించారు. ముఖ్యంగా 2017 నుంచి 2024 వరకు జరిగిన అంబుష్ దాడులు, ఐఈడి పేలుళ్లు, ఆయుధాల దోపిడీలు వంటి క్రిమినల్ ఘటనల్లో వీరి ప్రమేయం ఉన్నట్టు తెలిపారు. మావోయిస్టు నాయకులు, సభ్యులు ప్రభుత్వ సరెండర్ పాలసీని వినియోగించుకుని సమాజంలోకి వచ్చి శాంతియుత జీవితం గడపాలని కోరారు. ప్రజలు మావోయిస్టులకు సహకరించొద్దని, సహాయం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**ఎనిమిది మంది లొంగుబాటు**

ప్రభుత్వ నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న 8మంది సభ్యులు శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని సూపరింటెండెంట్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శబరీష్ సమక్షంలో లొంగిపోయారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'పోరుకన్నా ఊరు మిన్న-మన ఊరికి తిరిగి రండి' అనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రభావితమై 8మంది సభ్యులు హింసామార్గాన్ని వీడి ప్రశాంత జీవితం వైపు అడుగులు వేశారని ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన వారికి 24గంటల్లోపు రివార్డు నగదు పంపిణీ, వైద్య చికిత్స, పునరావాసానికి ప్రభుత్వ సహాయం, ఇతర అవసరాలకు శాశ్వత మార్గదర్శనం, తక్షణ సహాయంగా రూ.25వేల చొప్పున అందజేయనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఏటునాగారం ఎస్పీ ఉపాధ్యాయ, ములుగు డీఎస్పీ నలువాల రవీందర్, వెంకటాపురం సీఐ, ఎస్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తా : కిషన్ రెడ్డి

హైదరాబాద్, ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు ఉంటాయని.. అభివృద్ధి పనుల్లో మాత్రం పార్టీలకు అతీతంగా ప్రజల కోసం పని చేస్తామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బోరబండలోనిర్మించిన మంచినీటి రిజర్వాయర్ ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ కలసి నేడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. చాలా సంవత్సరాలుగా ఈ రిజర్వాయర్‌ను పూర్తి చేయాలని రెహమత్‌నగర్ ప్రజలు ఆందోళన చేశారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.

ఎన్నో ఆందోళనల తర్వాత ఈ రిజర్వాయర్ పూర్తి అవ్వడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. దేశంలో అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్‌కు స్థానం ఉందని తెలిపారు. గతం కంటే హైదరాబాద్ జనాభా 33 శాతానికి పెరిగిందని అన్నారు.. నగరానికి ఎంతోమంది జీవనోపాధి కోసం వస్తుంటారని చెప్పారు. హైదరాబాద్‌లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గత పదేళ్లుగా హైదరాబాద్‌కు ఒక్క చుక్క అదనపు నీరు గోదావరి, కృష్ణా జలశయాల నుంచి రాలేదని అన్నారు. భాగ్యనగరంలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని సిటీకి నీళ్లు ఎక్కువ కేటాయించాలని అధికారులను కోరారు. హైదరాబాద్ మెట్రోకు సంబంధించిన ప్లానింగ్‌ను కేంద్ర ప్రభుత్వానికి పంపాలని సూచించారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం అన్నిరకాలుగా కృషిచేస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## రవాణాశాఖ బలోపేతానికి కృషి

- పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈవీ వాహనాల పెంపు : మంత్రి పొన్నం ప్రభాకర్
- పంజాగుట్ట నుంచి హైదరాబాద్ కలెక్టరేట్ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం

బంజారాహిల్స్:

ప్రభుత్వం రవాణాశాఖ బలోపేతానికి కృషి చేస్తోందని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈవీ వాహనాల సంఖ్య పెంచుతు న్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలి పారు. జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్‌తో కలిసి ఆయన శని వారం పంజాగుట్ట నుంచి లక్డికాపూల్‌లోని హైదరాబాద్ కలెక్టరేట్ వరకు ఆర్టీసీ బస్సులో టికెట్ తీసుకొని ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా మహిళా ప్రయాణి కులతో మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈవీ వాహనాల సంఖ్య పెంచామని, బస్సులో సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో ప్రతి రోజూ ఉద్యోగాలు చేసే మహిళలతోపాటు ఇతర అవసరాల నిమిత్తం రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్నా ఇబ్బంది లేదని వారు మంత్రికి తెలిపారు. తమకు నెల వారీగా కొంత డబ్బు ఆదా అవుతుందని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. నగరంలో పెద్ద సంఖ్యలో ఆర్టీసీ బస్సులు వచ్చాయని తెలిపారు. ప్రయాణికులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోందని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేస్తున్నామన్నారు.

## వర్షాల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి : సీఎండి బలరామ్

ఈ మేరకు నేడు (శనివారం) సీఎండీ బలరామ్ కొత్తగూడెం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ప్రాంతాల జనరల్ మేనేజర్లు మరియు డైరెక్టర్లతో బొగ్గ ఉత్పత్తిపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా బలరామ్ మాట్లాడుతూ.. భారీ వర్షాలతో ఓపెన్ కాస్ట్ క్వారీలలో నీరు నిలిచి బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడే అవకాశం ఉన్నందున, గుంతల నుండి నీటిని తొలగించడానికి ముందుగానే మోటారు పంపులను సిద్ధం చేసుకోవాలని సూచించారు.ప్రతి గనికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని.. కనీస రోజువారీ బొగ్గు ఉత్పత్తి 2.2 లక్షల టన్నులు, రవాణా 2.4 లక్షల టన్నులు సాధించాలని వారు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్ ఈ అండ్ ఎం.డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్, పా కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్ డి. ఎం సుభాని, డైరెక్టర్ సి పి పి మనోహర్ , జి.ఎం మార్కెటింగ్ ఎన్. వి రాజశేఖర్ రావు లతో పాటు అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ లోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

తమ సమస్యలు పరిష్కరించా లంటూ వివిధ పథకాల దరఖాస్తు దారులు శనివారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. దాదాపు మూడు గంటలపాటు ఈ ధర్నా కొనసాగింది. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ షఫీవుల్లాఖాన్ బయటకు వచ్చి దరఖాస్తులు తీసుకోవటంతోపాటు సీపీఐ(ఎం) చేసిన సర్వేలో వెలుగు చూసిన సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు మేయర్ పునుకొల్లు నీరజకు వినతిపత్రం అందజేశారు. సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రం అధ్యక్షతన జరిగిన ధర్నాలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ.. దరఖాస్తుదారులు ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, వివిధ పథకాల కోసం దరఖాస్తులు పెట్టడంతోనే ప్రభుత్వం కదలదని, పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పదేండ్లు సాగదీసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాల కోసం అదే ధోరణి అవలంబిస్తోందని అన్నారు. గత ప్రభుత్వాన్ని తిట్టుకుంటూ పోతే సమస్యలు పరిష్కారం కావని, ఫోర్త్ సిటీ, మూసీ సుందరీకరణ, అందాల పోటీలకు ఉన్న డబ్బులు ఆరు గ్యారంటీలు అమలు చేయడానికి లేవా? అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రశ్నిం చారు. ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. పేదలకు ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు, పింఛన్ల పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు పారదర్శకంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, డివిజన్ కమిటీ నాయకులు నాగుల్ మీరా, బోడపట్ల సుదర్శన్, ఉపేందర్, నాగసులోచన, వజినేపల్లి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీర్, కార్పొరేటర్లు యర్రా గోపి, యల్లంపల్లి వెంకట్రావు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్లా దాసునగర్ లోని ఆంజనేయ స్వామి ఆలయంలో అభిషేకం



సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :

మండలంలోని వేచరేణి గ్రామ శివారు ఎల్లాదాస్ నగర్ లోని వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయ స్వామికి శనివారం పంచామృతాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం హెూమ కార్యక్రమాన్ని నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తమ భక్తి భావాన్ని చాటారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరుమాముల రామచంద్ర మూర్తి, పార్నంది ఆంజనేయ శర్మ, దేశపతి అమోఘశర్మతో పాటు గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ పడిపూజ మహెూత్సవం



సిద్దిపేట్ టైమ్స్ రామయంపేట మే 17

నిజాంపేట మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో శనివారం మాజీ సర్పంచ్ అంబటి రామస్వామి గౌడ్, కుమారుడు కన్నె స్వామి శ్రీకాంత్ గౌడ్, స్వగృహంలో హనుమాన్ మాల ధారణ స్వాముల ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమం చేపట్టారు. ఈ పడిపూజ కార్యక్రమంలో నార్లపూర్, ఖాజీపూర్,హైదరాబాద్, జక్కాపూర్,స్వాముల హాజరై అంజన్న భక్త సంకీర్తనలతో హనుమాన్ స్వాములు పడిపూజ మహెూత్సవాన్ని అంగరంగ వైభవంగా చేపట్టారు అనంతరం హనుమాన్ స్వాములకు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోను బాధితురాలికి అప్పగింత




సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 17

నిజాంపేటమండల పరిధిలోని నార్లపూర్ గ్రామానికి చెందిన ఎక్కల సుజాత తన మొబైల్ ఫోన్ ను నెల రోజుల క్రితం పోగొట్టుకోవడం జరిగింది. బాధితురాలు వెంటనే నిజాంపేట పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేసుకోగా సీఈఐఆర్ వెబ్సైట్ ద్వారా ట్రాప్ చేసి శనివారం బాధితురాలి యొక్క ఫోన్ అందించడం జరిగిందని ఇన్చార్జ్ ఎస్ఐ సృజన పేర్కొన్నారు.ఎవరైనా ఫోను పోగొట్టుకున్నట్లైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లయితే సీఈఐఆర్ సైట్ లో అప్లై చేసుకోవాలన్నారు. తద్వారా పోయిన ఫోనులో తిరిగి పొందవచ్చున్నారు.

## శ్రీ తిరుమల స్వామి ఆలయంలో అభిషేక కార్యక్రమాలు



సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 17

నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ తిరుమల స్వామి ఆలయంలో వైశాఖ మాసాన్ని పురస్కరించుకొని ఆలయ పురోహితులు వెంకట రామ్మోహన్ శర్మ ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి పూజా కార్యక్రమం చేపట్టారు. ఆలయంలో ప్రతి శనివారం వారం స్వామివారికి ధూప దీప నైవేద్యాలు అభిషేక కార్యక్రమాలతో పాటు సత్యనారాయణ స్వామి పూజలు చేపడుతామని స్వామివారికి భక్తులు కానుకల రూపంలో సమర్పించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్,దంపతులు తదితరులు ఉన్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### -జిల్లా కార్యవర్గ సభ్యుడు అశోక్




సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి:

పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్ అన్నారు. శనివారం మండలంలోని వేచరేణి గ్రామ శాఖ మూడవ మహాసభ సందర్భంగా నాయకుడు బింగి దుర్గయ్య జండా ఎగురవేయగా అనంతరం కర్రె ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పార్టీ పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. వేచరేణి బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని బ్రిడ్జి నిర్మాణానికి ఒక కోటి 96 లక్షల నిధులు మంజూరు అయినప్పటికీ నత్తనడకన పని సాగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకోగా కార్యదర్శిగా ఎగుర్ల ఎల్లయ్య, సహాయ కార్య దర్శులుగా బసవరాజు నాగరాజు, ఎండి హబీబ్, కోశాధికారిగా బండారి కనకయ్య, సోషల్ మీడియా అధ్యక్షుడిగా ఎగుర్ల నరేష్, ప్రచార కార్యదర్శిగా తరిగొప్పుల రాజయ్య తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ మహాసభ కార్యక్రమంలో నాయకులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, నంగి కనకయ్య, నంగి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల బస్టాండ్ ఆవరణలో చట్టాలపై అవగాహన




సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :

చేర్యాల బస్టాండ్ ఆవరణలో మహిళలు, ప్రజలకు రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు,గుడ్ టచ్ బ్యాడ్ టచ్,సామాజిక రుగ్మతల గురించి హుస్నాబాద్ షీ టీం ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు ఖాతా సమాచారాన్ని ఎవరికీ తెలుపవద్దని సైబర్ నేరాలు జరిగితే 1930 కి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఏదైనా సంఘటన జరిగితే మహిళలు మౌనం వీడాలని మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందని అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దని తెలిపారు. ఈ సందర్భంగా షీ టీం నిర్వహిస్తున్న విధులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్, పోక్సో, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు నూతన చట్టాల గురించి వివరించారు. సోషల్ మీడియాకు ఎంత దూరంగా ఉంటే భవిష్యత్తు అంత మంచిగా ఉంటుందని డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఉండాలని వేసవికాలంలో ఇంటి బయట, డాబాపై పడుకునే వారు జాగ్రత్తగా ఉండాలని మహిళలు వేదనకు గురి అయితే 100 నంబర్ లేదా 8712667434 నంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ,చేర్యాల పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు వేగవంతం చేయాలి : రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతి



సిద్దిపేట్ టైమ్స్ రామయంపేట మే 17

అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు వేగవంతం చేయాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతి అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండలం నస్కల్, నంద గోకుల్, చల్మెడ గ్రామాల్లో సొసైటీ, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించడం జరిగిందన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలన్నారు. టార్పోలిన్లు అందుబాటులో ఉంచుకొని రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు బురాని మంగ, బురాని వాణి, రైతులు అదే స్వామి, ఊడేపు రాజయ్య, కూడవెల్లి చంద్రం తదితరులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు



సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట మే 17

కాట్రియాల గ్రామానికి చెందిన గొల్ల అంజయ్య కు వచ్చిన సిఎంఆర్ఎఫ్ చెక్కును గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అంజయ్యకు అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది నిరుపేదలకు ఒక వరం అని, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని వారు అన్నారు.పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులు అందిస్తు నిరుపేదలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు లకు కాట్రియాల గ్రామ కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారుడు అంజయ్య కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమ్మరి రమేష్ చారి, గ్రామ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి,నాయకులు చింతం సత్యం,కొప్పుల హనుమండ్లు,కుమార్,లింగం,బాలయ్య,కట్ట రాజు తదితరులు పాల్గొన్నారు

# ఆధునిక వ్యవసాయంతోనే అధిక దిగుబడి





సిద్దిపేట టైమ్స్,తూప్రాన్/మనోహరాబాద్ :-

రైతులు,ఆధునిక పద్ధతి,ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించి అధిక పంట దిగుబడి సాధించవచ్చు అని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్

శ్రీనివాస్ రెడ్డి( కీటక శాస్త్రవేత్త) తెలిపారు .రైతు ముంగిట శాస్త్రవేతలు కార్యక్రమం లో భాగంగ మనోహరాబాద్ మండలం లోని ముప్పిరెడ్డిపల్లి,పర్కిబండ తూప్రాన్ మండలం అల్లాపూర్ గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అధికారి గంగమలు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో రైతులకు రాబోయే వానాకాలం పంటలలో యాజమాన్యం పద్ధతులను గురించి వివరించారు సేంద్రియ వ్యవసాయం పండించే రైతులు ముందుగా మూడు సంవత్సరాలు తమ పొలంలో జీలుగా, పిల్లి పెసర, పచ్చిరొట్ట, జనుము, బెబర్లు 5 రకాల విత్తనాలు వేసి మొలకెత్తిన తర్వాత కలియ దున్నడంతోనేల సారం పెరుగుతుందని అన్నారు. యూరియాకు బదులుగా 200 కిలోల వర్మి కంపోస్టు వేయాలని మంచి దిగుబడి వస్తుందని చెప్పారు. కాండం తొలిచూ పురుగు వచ్చినట్లయితే లింగాకర్షణ బుట్టలు పెట్టాలని వాటితో మగ పురుగు లింగాకర్షణ బుట్ట వాసనకు అందులో చేరుతాయని మిగతా పురుగులు నశించిపోతాయని అన్నారు. అలా తగ్గనిచో ఆర్గానిక్ వేప నూనె, కాను గా నూనె స్ప్రే చేయాలని చెప్పారు . రైతులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలని తమ సిబ్బందితోపాటు తాము అండగా ఉంటామని రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు దిష్టి సాధించాలని సేంద్రియ పంటలకు మార్కెట్లు అధిక డిమాండ్ ఉందని చెప్పారు.తక్కువ యూరియా వాడకం, రసాయన పురుగు మందులు వాడడంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, సమర్థ నీటి వినియోగం, అటవీ వ్యవసాయం, విత్తన, నేల శుద్ధి, పంట మార్పిడి, రైతులు ఎవి కొన్న రసీదులు జాగ్రత పర్చుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు గంగమల్లు, సంతోష, శాస్త్రవేత్త శ్రీనివాస్, వినయ్, మండల పశువైద్యాధికారి లక్ష్మీ ఆయిల్ ఫామ్ అధికారి అశోక్ సహాయ వ్యవసాయ అధికారి సచిన్, విజయలక్ష్మి, వెంకటస్వామి, నాయకులు పెంటయ్య, భగవాన్ రెడ్డి, రైతులు గ్రామ ప్రతినిధులు , యువకులు పాల్గొన్నారు

# శిఖం భూమిని కాపాడండి

సిద్ధిపేట టైమ్స్ దౌల్తాబాద్

వీరారెడ్డిపల్లి చౌదరి చెరువు శిఖం భూమి కబ్జాకు పాల్పడుతూ విక్రయాలు చేస్తున్నారని రెవెన్యూ అధికారులు శిఖం భూమిని సర్వే చేసి కబ్జాదారుల నుంచి కాపాడాలని వీరారెడ్డి పల్లి గ్రామస్తులు అన్నారు. శనివారం రాయపోల్ మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వీరారెడ్డి పల్లి గ్రామంలో చౌదరి చెరువు శిఖం భూమి 147 సర్వే నంబర్ లో గల భూమిని కొందరు వ్యక్తులు గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ తదనంతరం ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించడం జరిగిందన్నారు. ఈ శిఖం భూమి విక్రయాన్ని గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గ్రామంలో క్రీడా ప్రాంగణం, పల్లె ప్రకృతి వనం, అంగన్వాడి సొంత భవనం నిర్మించడానికి స్థలం లేకపోవడంతో నిర్మాణాలు చేపట్ట లేకపోయారు. పలుమార్లు రెవెన్యూ అధికారులకు



విన్నవించిన స్పందించడం లేదన్నారు. కావున రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి చౌదరి శిఖం చెరువు భూమిని రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి పల్లి గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చార్వాక మోడల్ స్కూల్ యాజమాన్యం సన్మానం

సిద్దిపేట టైమ్స్ అక్బరుపేట/భూంపల్లి

ఏపీ ఈసెట్ లో ఈసీఈ విభాగం మొదటి, రెండవ ర్యాంకుల లో ప్రభంజనం సృష్టించిన సిద్దిపేట జిల్లా అక్బరుపేట భూంపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన విద్యార్థినిలు కట్లే రేవతి, పంజ నవ్య లు ను శనివారం చార్వాక మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ధర్మారం కుమార్, స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ మాన్కాల బాలకృష్ణ, ఉపాధ్యాయులు వాని, శ్రీలత లు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కుమార్ మాట్లాడుతూ, ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చార్వాక మోడెల్ స్కూల్లో కట్లే రేవతి, పంజ నవ్య చదువుకున్నారని, రాష్ట్రంలోని మంచి ర్యాంకు సాధించి చార్వాక మోడల్ స్కూల్ గౌరవాన్ని,తల్లి తండ్రులు పేరుని నిలబెట్టినందున విద్యార్థులకు అభినందనలు తెలిపారు. చిన్నారులు చార్వాక స్కూల్లో చదువుతున్నప్పుడు కూడా అన్నింటిలో ముందంజలో ఉండేవారని గుర్తు చేశారు. చిన్నారుల బంగారు



భవిష్యత్తు కోసం చార్వాక మోడల్ స్కూల్ ఎల్లప్పుడూ అండగా ఉండి కృషి చేస్తుందని తెలిపారు.

# సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి

-తగిరెడ్డి దేశిరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి

- నిరక్షరాస్యులైన వయోజనులను చదివించాలి
- బడి మానేసిన వారిని సార్వత్రిక పాఠశాలలో చేర్పించాలి
- ఎస్.ఎస్.సి. పూర్తిచేసి చదువు మానేసిన వారిని సార్వత్రిక పాఠశాలలో ఇంటర్ చదివించాలి
- బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

సిద్ధిపేట టైమ్స్, నంగునూరు, మే 17:

సంపూర్ణ అక్షరాస్యత సాధించడం కోసం స్వయం సహాయక బృందాలు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ఉల్లాస్, సార్వత్రిక పాఠశాల, బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి సూచించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఉల్లాస్, సార్వత్రిక పాఠశాల, బడిబాట కార్యక్రమాలపై మండల పరిధిలోని స్వయం సహాయక బృందాల వీవోలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉన్నత పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, దాసరి సుధాకర్, టి.కనకయ్య, పద్మ, ఐకెపి ఏపీఎం మహిపాల్ పాల్గొని ప్రధానోపాధ్యాయులు, వీవోలకు సంపూర్ణ అక్షరాస్యతపై దిశా నిర్దేశం చేశారు. మండల విద్యాశాఖ అధికారి దేశి రెడ్డి మాట్లాడుతూ వివిధ గ్రామాలలో వయోజనులైన నిరక్షరాస్యులను వివోలు గుర్తించాలని చెప్పారు. ఉల్లాస్ పథకం కింద వారిని



అక్షరాస్యులుగా మార్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఇందుకోసం ఆయా గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమన్వయం చేసుకొని వివో నాయకులు వాలంటీర్లను ఎంపిక చేసి నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తయారు చేసి సంపూర్ణ అక్షరాస్యత వైపు అడుగులు వేయాలని కోరారు. ఆయా గ్రామాలలో మధ్యలో చదువు మానేసిన వారిని గుర్తించాలన్నారు. మధ్యలో బడి మానేసిన వారు పాఠశాల వయసు గ్రూపు వారైతే వారి వయసుకు అనుగుణంగా ఎనిమిదవ తరగతి వరకు ఆయా తరగతుల్లో చేర్పించాలని సూచించారు. పాఠశాల వయసు కంటే ఎక్కువ వయసు వారిని సార్వత్రిక పాఠశాలలో పదో తరగతిలో చేర్పించి, ప్రతి వారం సార్వత్రిక పాఠశాల అధ్యయన కేంద్రంలో తరగతులకు హాజరై తర్వాత పరీక్షలు రాసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పదవ తరగతి పూర్తి చేసి చదువు మానేసిన వారిని గుర్తించి సార్వత్రిక పాఠశాల ద్వారా ఇంటర్ చదివించాలన్నారు.



బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలను గుర్తించి స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో విషయ నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యను బోధించడమే కాక, విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు అందిస్తారని తెలిపారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం కూడా అందిస్తారని వివరించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి శుక్రవారం గ్రామంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల ఆవశ్యకతను తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు దాసరి పెంటయ్య, సి.హెచ్. మోహన్ బాబు, రేణుక, మండల పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆయా గ్రామాల వీవోలు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా లో టీజీఐఐసి ఈడి నిఖిల్ చతుర్వేది పర్యటన..





-ఇండస్ట్రియల్ పార్క్ కోసం కేటాయించిన స్థలాలను పరిశీలించిన టీజిఐఐసి, జిల్లా అధికారులు

సిద్ధిపేట టైమ్స్, సిద్ధిపేట ప్రతినిధి, మే 17

సిద్దిపేట జిల్లా ములుగు, వర్గల్ మండలాల్లో టీజిఐఐసి ఈడినిఖిల్ చక్రవర్తి పర్యటించారు. వర్గల్, ములుగు మండలాల్లో నీ ములుగు, పీర్లపల్లి, కొత్తూరు, వర్గల్, తునికి బొల్లారం గ్రామాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన చేశారు. సుమారు వెయ్యి ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు టీజిఐఐసి ఈడి నిఖిల్ చక్రవర్తి తెలిపారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం ఇప్పటి వరకు సేకరించిన భూమి వివరాలు, ఇంకా సేకరించాల్సిన భూమి ఎంత.. సేకరించిన భూములకు సంబంధించి ఏమైనా వివాదాలు ఉన్నాయా అని ఈడి జిల్లా ఉన్నతాధికారులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈడి నిఖిల్ చక్రవర్తి తో పాటు సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ హమీద్, జీడిమెట్ల జోనల్ మేనేజర్ అనురాధా, టీజిఐఐసి డిజిఎం లు రామ్ దేవ్, నాగరాజు, స్థానిక రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఆలయానికి విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే..

సిద్దిపేట్ టైమ్స్
రామయంపేట మే 17 :




నిజాంపేటమండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని గౌడ సంఘ సభ్యులు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ను కోరగా వెంటనే స్పందించి ఆలయానికి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు గౌడ కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెల్లా లక్ష్మణగౌడ్,దుబ్బ రాజా గౌడ్, అంజా గౌడ్, అశోక్ గౌడ్, బాలరాజ్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## పిడుగుపాటుకి ఇద్దరు విద్యార్థులు మృతి





గాయపడిన విద్యార్థి

సిద్దిపేట టైమ్స్ తూప్రాన్ /మనోహరాబాద్ :-

సరదాగా ఆడుకుందామని మైదానం కు వెళ్లిన విద్యార్థులను పిడుగు రూపంలో బలి తీసుకున్న ఘటన మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో ని 11 వ పడాల్ పల్లి లో పలువురు యువకులు,విద్యార్థులు క్రికెట్ ఆడుకోవడానికి స్థానిక చెరువు కుంట మైదానం లో వెళ్లగా శనివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం రావడం తో విద్యార్థులు పక్కనే ఉన్న మామిడి చెట్టు కిందకు వెళ్లగా చెట్టు పై పిడుగు పడడం తో ఇద్దరు విద్యార్థులు పంభాల యశ్వంత్ (13) ప్రసాద్ (15) లు అక్కడికక్కడే మృతి చెందగా మరో విద్యార్థి కిరణ్ (12) కు గాయాలయ్యాయి. మృతదేహాలను ప్రభుత్వ అస్పత్రి మార్చురికి తరలించారు.గాయపడిన విద్యార్థికి చికిత్స అందిస్తున్నారు.కళ్ళముందు ఉండే పిల్లలను పిడుగు రూపంలో మింగేసిందని తల్లిదండ్రులు బోరున విలపించడం తో పలువురిని కలచి వేసింది.

## ఆది ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా మహా యజ్ఞం



సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :

చేర్యాల పట్టణంలోని ఆది ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా యజ్ఞ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహా యజ్ఞం సందర్భంగా ఆలయంలో ఉదయం గణపతి పూజ, స్వామివారికి పంచామృత అభిషేకం నిర్వహించిన అనంతరం ప్రత్యేక పూజలు జరిపారు. మహా యజ్ఞ కార్యక్రమంలో హనుమాన్ దీక్షా స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని లోక కళ్యాణం కోసం శ్రీ ఆది ఆంజనేయ స్వామి దేవాలయంలో మహా యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.







# రైతులు నచ్చిన మెచ్చిన చట్టం భూ భారత రెవిన్యూ చట్టం..

## -రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి.....





సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి మే 17

మెదక్ జిల్లా చిలిపి చెడు మండలం శీలం పల్లి రైతు వేదిక వద్ద భూభారతి చట్టం సదస్సును నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.

ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర పిసిరిస్ట్ చైర్మన్ మెట్టు సాయి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రెవెన్యూ మినిస్టర్ గా నేను మా స్వార్థం కోసం ఈ చట్టాన్ని చేయలేదు 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి అందులో ఉన్న ముఖ్యమైన అంశాలను తీసుకుని వేలాదిమంది అభిప్రాయాలను తీసుకొని మీరు నచ్చిన మెచ్చిన చట్టమే భూభారతి చట్టం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు..

ఆనాడు ధరణి చట్టాన్ని తీసుకొచ్చారు కానీ సమస్యలు వస్తే దాన్ని పరిష్కరించే మార్గం చూపు లేదన్నారు దానికి కారణంగా భూములున్న ఆసాములు ఇబ్బంది పడ్డారని తెలిపారు. రైతుల భూ సమస్యలు గుర్తించే ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. మనిషికి ఆధార్ ఎలా ఉంటుందో అదే విధంగా భూదాన్ను కూడా ఈ చట్టంలో పెట్టడం జరిగిందన్నారు.

ఎక్కువగా భూములకు బౌండరీ లేకపోవడం మ్యాప్ లేకపోవడం వల్ల భూ సమస్యలు తలెత్తాయన్నారు.

భూభారతి చట్టంలో సర్వే చేసి మ్యాపులు ఇచ్చి పాస్ బుక్ లో అప్లోడ్ చేస్తే శాశ్వతంగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ సర్వే నంబర్ కి గాని ఆ ఖాతాకి గాని భవిష్యత్తులో ఎప్పుడు ఇబ్బందులు రావనిఈ సందర్భంగా తెలిపారు. రాబోయే రోజుల్లో రిజిస్ట్రేషన్ టైం లోనే భూములకు సర్వే మ్యాప్ రిజిస్ట్రేషన్ తో పాటు మీ పాస్ బుక్ లో కానీ మీ డాక్యుమెంట్ లో కానీ అప్లోడ్ చేసే కార్యక్రమాన్ని ఈ చట్టంలో ప్రవేశపెట్టనున్న అని తెలిపారు..

భూభారతి చట్టంలో రైతులకు డాక్యుమెంట్ సాఫ్ట్ కాపీ తో పాటు హార్డ్ కాటు కూడా అందించి జమాబంది కార్యక్రమాన్ని కచ్చితంగా ఏర్పాటు చేస్తామన్నారు.

శిల్పిచేడ్ మండలంలో ఉన్న 16 రెవెన్యూ గ్రామాల్లో 1000 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు వాటిని పరిష్కరించే విధంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

భూభారతి కోసం నాలుగు పైలెట్ మండలాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ మండలాల్లో వచ్చిన దరఖాస్తుల్లో సాదా బైనామ కాకుండా మిగతా అంశాలన్నిటిని జూన్ రెండు నాడు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఫారెస్టు రెవెన్యూ దేవాలయాలకు సంబంధించిన కొన్ని భూతాగాదాలున్న మాట వాస్తవమని భూ సమస్యలు ఎక్కడైతే ఉన్నాయో అక్కడ ప్రత్యక్షంగా సర్వే చేసి శాశ్వతంగా ఆ భూ సమస్యలకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజ్ కు సూచన చేశారు.

ధరణిలో ఏ సమస్య వచ్చినా సివిల్ కోర్టుకు పోవాల్సి వచ్చేదని కానీ భూభారతిలో ఎమ్మార్వో ఆర్డీవో అడిషనల్ కలెక్టర్ సీసీఎల్ ఏ స్థాయిలో తప్పు జరిగితే ఆ స్థాయిలో అప్పిల్కు వెళ్లే అవకాశం ఈ చట్టంలో వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు అంతే కాకుండా ప్రత్యేకంగా ట్రిబ్యునల్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఎమ్మార్వో స్థాయి అధికారులతో వారి టీం మీ గ్రామానికి వస్తుందని భూభారతికి చట్టానికి సంబంధించి రెండు రోజుల ముందే మీకు దరఖాస్తు ఫారాలు ఇస్తారని మీ సమస్యలు ఇచ్చేసి అధికారులకు ఇస్తే మీ సమస్యను మీ గ్రామంలోని పరిష్కరించే విధంగా చూడడం జరుగుతుందన్నారు. రైతులెవరు భూభారతి చట్టం గురించి అభద్రతకు గురికా వద్దన్నారు

మీరు నచ్చిన మెచ్చిన చట్టమే భూభారతి చట్టం అన్నారు. పేదవాడికి మంచి కలిగించే ఉద్దేశం కొద్దీ ఈ చట్టాన్ని సవరించే అవకాశం కూడా కల్పించడం జరిగింది అన్నారు. భూభారతి చట్టాన్ని అమలు చేసే దాంట్లో అధికారులు నిర్లక్ష్యం వహించిన స్వార్థపూరితమైన ఆలోచనతో ఎవరైనా రైతులను ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే ఈ చట్టంలో ప్రొహిబిషన్ ఏర్పాటు చేశామని అలాంటి అధికారుల మీద కఠిన చర్యలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉంటాయని మంత్రి అధికారులను హెచ్చరించారు. అధికారులు మానవతా దృక్పథంతో ఉండాలని సూచించారు. ఇందులో ఏ రాజకీయ పార్టీ ముఖ్యం కాదు అన్నారు. రాష్ట్రంలో 32 మండలాలు భూభారత్ చట్టం తీసుకొచ్చామని జూన్ రెండు నాడు దాని ఫలితాలు ప్రజలకు అందుతాయి అన్నారు. ఆగస్టు 15 నాటికి భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలన్నిటినీ పరిష్కరించాలన్నది ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు..

ఈరోజు సాయంత్రం వరకు రాష్ట్రంలో సుమారు 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను భూభారతి చట్టం కోసం నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. జూన్ రెండో తారీఖు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ట్రైని సర్వేయర్లని నియమిస్తామని మంత్రి స్పష్టం చేశారు.. ప్రతి మండలము యూనిట్ చేసి సర్వేలను ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చూస్తామన్నారు ఇప్పటివరకు ప్రభుత్వం తరపున 256 మంది సర్వేయర్లు ఉన్నారని మరో వెయ్యి మంది సర్వేయర్లు ఉండే విధంగా కార్యక్రమం చేపడతామన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా 10,956 వీఆర్వో వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారని గుర్తు చేశారు దాని వలన గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల ప్రాంతాల్లో నివసించే భూములు ఉన్న రైతులు రెవెన్యూ అధికారులు ఇబ్బంది గురయ్యారు అన్నారు. ప్రజల కోరిక మేరకు జూన్ రెండో తారీఖున 10,956 రెవెన్యూ అధికారులను నియమించడం జరుగుతుందన్నారు. పేదవాళ్లలో బహు పేదవారికి ఇల్లు నిర్మించాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్రంలో మొదటి విడతగా నాలుగున్నర లక్షల ఇండ్లు ఇస్తున్నామని అందులో భాగంగా నియోజకవర్గానికి 3500 చొప్పున ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి వివిధ స్థాయిలో ఆగిపోయిన వాటిని ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఆ శాఖ మంత్రిగా చెబుతున్నానని ఆయనస్పష్టం చేశారు..

ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ.. అందరికీ మెతుకు పెట్టిన జిల్లా మెదక్ జిల్లా అని కొనియాడారు కానీ మెదక్ మాత్రం ఇప్పటికీ వెనుకబడే ఉందన్నారు.

గత ప్రభుత్వం ధరణి తీసుకొచ్చి రైతులను గోస పెట్టిందని అలా ఈ ప్రభుత్వం ఉండకూడదని ఎంపీ రఘునందన్ రావు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు.

రెవిన్యూ పరంగా ఉమ్మడి మెదక్ జిల్లాను విభజించారని. మెదక్ సిద్దిపేట సంగారెడ్డి జిల్లాలో కొత్తగా ఏర్పడిన మండలాల్లో ఎమ్మార్వో ఎంపీడీవో పోలీస్ స్టేషన్ కార్యాలయం లేవని వాటికి ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ కింద నిధులు మంజూరు చేయాలని కోరారు. మూడు జిల్లాల కలెక్టర్లతో సమీక్షించి ప్రభుత్వ కార్యాలయం నిర్మించేలా కృషి చేయాలి అన్నారు.

ఆధార్ కార్డు ఇచ్చినట్లే రైతులకు భూభారతి చట్టంలో భూధాన్ కార్డు ఇవ్వాలని ఆలోచన మంచి పరిణామం అన్నారు.

గౌతాపూర్ గ్రామంలో 10 సంవత్సరాల నుంచి రైతులకు పట్టా పాస్ బుక్కు లేక వారు పండించిన ధాన్యాన్ని కూడా వారూ అమ్ముకునే పరిస్థితిలో లేదన్నారు వారంతా గిరిజన బిడ్డలేనని వారికి పాస్ బుక్ లు ఇప్పించి వారి సమస్యను పరిష్కరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని.

ఇదే విషయాన్ని నరసాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కూడా మంత్రి దృష్టికి తీసుకురాగా దానికి మంత్రి స్పందిస్తూ గౌతాపూర్ రైతుల సమస్యను త్వరలోనే పరిష్కరించి పట్టా పాస్ బుక్కులు ఇంటికి వచ్చే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు.. చిన్న చిన్న విషయాలకు రైతులు కోర్టులకు వెళ్తున్నారని దానివలన కోర్టులపై భారం పడుతుందని ఇప్పటికే దేశంలో 5 కోట్ల కేసులు సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్నాయని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

ఈ సందర్భంగా సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. భూభారతి చట్టంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద నా నియోజకవర్గంలో నా మండలాన్ని ఎంపిక చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. చాలా సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయని భావిస్తున్నాన్నారు. గతంలో ధరణిలో చాలా సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు

సాదా బైనామా కింద దరఖాస్తులు పెట్టుకున్న వారికి కూడా భూభారతిలో అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు భూమి తక్కువగా %బఅుఅ% రైతులు ఎక్కువమంది ఉన్నారని అలాంటి వాటిని పరిష్కరించాలన్నారు. మెదక్ జిల్లాలో అటవీ ప్రాంతం ఎక్కువగా ఉంది కాబట్టి రెవెన్యూ ఫారెస్టు సంబంధించిన భూతాగాదాలను పరిష్కరించాలన్నారు అలా శివంపేట మండలం నవ పేటకు సంబంధించి గ్రామం మొత్తం 1400 ఎకరాలు రెవెన్యూ ఫారెస్ట్ వల్ల ఒక్కరికి కూడా పట్టా సర్టిఫికెట్ ఇవ్వలేదు అన్నారు దాని స్పెషల్ కేసు కింద తీసుకొని ఆ సమస్యను పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కొంగోడు, రత్నాపూర్ గ్రామాలకు సంబంధించి పరంపోగు భూములను పరిష్కరించాలని ఆమె మంత్రి దృష్టికి తీసుకెళ్లారు..

సిల్క్ సైడ్ మండలం కొత్తగా ఏర్పాటు అయిందని ఎంపీడీవో ఎంఆర్ఓ కార్యాలయం లేదని వాటికి నూతన భవనాలు మంజూరు చేయాలని కోరారు.

అలాగే నర్సాపూర్ %శ్రీశీ% ఆర్డీవో కార్యాలయం ఎన్ఆర్ఈజీఎస్ భవనంలో నడుస్తుందని ఆడియో కార్యాలయం మంజూరు చేయాలని మంత్రిని కోరారు..

నర్సాపూర్ నియోజకవర్గంలో

గతంలో నర్సాపూర్లో నిర్మించిన 500 హత్నూరలో 140 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు చాలావరకు పెండింగ్లో ఉన్నాయని వాటికోసం నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు..

పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.. అంతారం గ్రామాన్ని కౌడిపల్లి రెవెన్యూలో కలపాలని ఆమె కోరారు..

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రెవెన్యూ వివాదహిత మండలం గా చిలిపిచేడు మండలాన్ని తీర్చిదిద్దాం... అని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మినిస్టర్ సూచన ప్రకారం ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో 14 నాడు భూభారతి చట్టం ప్రజలకు రైతులకు అంకితం ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి వర్యుల ఆదేశానుసారం ప్రతి మండలంలో అవగాహన సదస్సు నిర్వహించడం

జరిగిందన్నారు పాత ధరణి పోర్టల్ ఉన్న ఇబ్బందులను సరి చేసే విధంగా కొత్త భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారన్నారు.మండలంలో

16 రెవెన్యూ గ్రామాలను తాసిల్దార్ నేతృత్వంలోని బృందం తో పర్యటించి దరఖాస్తులు తీసుకున్నాం.. అని వివరించారు.

ఈ రెవెన్యూ సదస్సులో సుమారుగా 1000 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.జూన్ రెండు నుంచి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తాం.. అని అన్నారు.

అనంతరం చిలిపి చెడు మండలంలో ఉన్న ఐదు మంది రైతులకు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను మంత్రి అందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి. మెదక్ ఆర్డిఓ రమాదేవి నరసాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి. నర్సాపూర్ తాసిల్దార్లు శ్రీనివాస్, ఆంజనేయులు సహదేవ్ ఆర్ఐ లు శ్రీహరి, సునీల్ సింగ్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# టీచర్ల వృత్యంతర శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి





**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట ప్రతినిధి, మే 17**

సిద్దిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం చేపట్టిన ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలల టీచర్ల వృత్యంతర శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో, నిర్వహించబడుతున్న గణితము మరియు ఆంగ్ల ఉపాధ్యాయుల శిక్షణా శిబిరాన్ని, ఉద్దేశించి మాట్లాడుతూ, టీచర్లు బలోపేతం అయితే పిల్లలు బలోపేతం అవుతారు అన్నారు. తద్వారా ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ పటిష్టం అవుతుందని సూచిస్తూ, శిక్షణలో భాగంగా కంటెంట్, ఐసిటి మరియు మెథడాలజీకి సంబంధించిన ఇచ్చినటువంటి అంశాలను, చక్కగా తెలుసుకొని, వాటిని పాఠశాలల్లో అమలు చేయవలసిందిగా సూచించారు. అంతేకాకుండా ఆంగ్ల ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పిల్లలు విస్తృతంగా చదివేల ప్రోత్సహించి వీలైనంత మటుకు, గ్రామరు మరియు స్పోకెన్ ఇంగ్లీష్ అంశాలపై దృష్టి పెట్టి, పిల్లవాడు స్వీయ పాఠకుడు అయ్యేలా శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులను కోరారు. గణిత ఉపాధ్యాయులు లాజికల్ మాథెమాటిక్స్ పై దృష్టి, పెట్టి గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు మరింత నైపుణ్యవంతులుగా తయారు చేసేలా, శిక్షణ పొందుతూ, చక్కని ప్రణాళికతో బోధిస్తూ, శిక్షణానంతరం వాళ్ళల్లో వచ్చిన మార్పుని, మరియు ఎలాంటి ప్రాక్టీసెస్ చేస్తున్నారు అన్న అంశాన్ని ,ఇంపాక్ట్ స్టడీ లాగ నిర్వహించి రాబోయే కాలంలో మరింత నైపుణ్యవంతమైనటువంటి శిక్షణను తీసుకోవాల్సిందిగా తెలియజేశారు

## త్వరలో మున్నూరు కాపు సంఘం ఎన్నికలు




**రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య**
**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, మే 17:**

మున్నూరు కాపుల అభివృద్ధి లక్ష్యంగా మున్నూరు కాపు సంక్షేమ సంఘం పనిచేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నేత పాల సాయిరాం తో కలిసి ఆయన మాట్లాడారు. త్వరలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఎన్నికలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేసి ఎన్నికలు చేపడతామన్నారు. అయితే అన్ని గ్రామ మున్నూరు కాపు సంఘాల అధ్యక్ష కార్యదర్శులకు ఇందులో ఓటు హక్కు కల్పించామని తెలిపారు. ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మున్నూరు కాపు సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అల్లం ఎల్లం, పట్టణ అధ్యక్షుడు ఆకుల బాలయ్య, కోశాధికారి ఆకుల రాజయ్య, కాసర్ల మురళీ, కోశెట్టి పాండు పటేల్ పాల్గొన్నారు.

## మల్లన్నను దర్శించుకున్న ఎస్బిఐ జనరల్ మేనేజర్ దంపతులు



**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

కొమురవెల్లి మల్లికార్జున స్వామిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ వివేక్ చంద్ర జైస్వాల్ దంపతులు శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి దేవాలయం లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఆలయానికి వచ్చే భక్తులతో పాటు మండల ప్రజలకు బ్యాంకు సేవలు ఉపయోగపడతాయని తెలిపారు. స్వామివారి దర్శనం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని ఇది తనకు లభించిన మహాభాగ్యం అని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జనరల్ మేనేజర్ దంపతులకు స్వామివారి ప్రసాదాన్ని, శేష వస్త్రములను అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఏజీఎం అరుణ్ జ్యోతి, రీజనల్ బ్యాంక్ అధికారి సంతోష్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ క్రాంతి, ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్ లు ఉన్నారు.

# డాగ్ స్క్వాడ్ తనిఖీ





**సిద్దిపేట టైమ్స్, నంగునూరు, మే 17:**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో శనివారం సాయంత్రం రాజగోపాలపేట పోలీసుల ఆధ్వర్యంలో నార్కోటిక్ డ్రగ్స్, గంజాయి నిర్మూలన లో భాగంగా డాగ్ స్క్వాడ్ టీంల తో తనిఖీలు నిర్వహించారు. రెండు డాగ్ స్క్వాడ్

టీములు నంగునూరులోని అన్ని కిరణా షాపులు, హెూటళ్ళు, దాబాలు, స్కూళ్లు, కాలేజీల పరిసర ప్రాంతాలను నంగునూరు చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను జల్లెడ పట్టాయి. రాజగోపాల్ పేట ఎస్ఐ ఎం.డి.ఆసిఫ్, ప్రొబేషనరీ ఎస్సై బి.సౌజన్య ఇతర పోలీస్ సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజగోపాలపేట ఎస్సై ఎం.డి.ఆసిఫ్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడి యువకులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, దీనిని నివారించి యువతను సన్మార్గంలో నడిపేందుకు డ్రగ్స్ మత్తు పదార్థాలను ప్రభుత్వం నిషేధించిందన్నారు. ఎవరైనా డ్రగ్స్ మత్తు పదార్థాలు అమ్మవద్దని అలా అమ్మడం చట్ట రీత్యా నేరమని తెలిపారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలను కలిగి ఉన్నా, వాటిని అమ్మినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# సరైన దారిలో పెట్టాలంటే

తల్లిదండ్రులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కొన్ని సార్లు పిల్లలు తప్పుదారి పట్టే అవకాశాలు లేకపోలేవు. అలా జరగకుండా ఉండాలంటే కొన్ని సూత్రాలు పాటించడం మంచిదని సూచిస్తున్నారు నిపుణులు. వాటి ద్వారా పిల్లలను సరైన దారిలో నడిపించడంతో పాటు వారిని బాధ్యతాయుతంగా కూడా తీర్చిదిద్దొచ్చు. దీన్నే క్రియేటివ్ పేరెంటింగ్ అంటారు. మరి ఆ సూత్రాలేంటే ఈ రోజు తెలుసుకుందాం

సాధారణంగా ఎవరైనా సరే మంచి కంటే చెడు వైపు చాలా తొందరగా ఆకర్షితులవుతుంటారు. ఈ లక్షణం పిల్లల్లో మరింత ఎక్కువ. పైగా వారికి ఇది మంచి, ఇది చెడు అని ఆలోచించే పరిణతి కూడా ఉండదు. కాబట్టి చెడు విసిరే వలలో సులువుగా చిక్కుకుపోతుంటారు. అందుకే చిన్నారులను ఎప్పటికప్పుడు సునిశితంగా గమనించడం ద్వారా వారి ప్రవర్తన ఎలా ఉందో ఓ అంచనాకు రావొచ్చు. వారు ఏమైనా తప్పులు చేస్తున్నపుడు వాటి గురించి వివరించడంతో పాటు మళ్లీ మళ్లీ వాటిని పునరావృతం చేస్తే వారు ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందో అర్థమయ్యేలా చెప్పాలి.

ఆదేశించవద్దుకొందరు తల్లిదండ్రులు పిల్లలపై 'అది చేయకు.. ఇలా ఉండద్దు..' అంటూ ఎన్నో రకాల ఆంక్షలు విధిస్తుంటారు. పైగా తాము సాధించాలనుకున్న లక్ష్యాలు, ఆశయాలను బలవంతంగానైనా తమ చిన్నారుల ద్వారా సాకారం చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. పైగా భవిష్యత్తులో సాధించాల్సిన లక్ష్యాలను సైతం ఇప్పుడే నిర్ణయించేసి దాన్ని సాధించి తీరాలని ఆదేశిస్తుంటారు. ఇలాంటి వాతావరణంలో పెరిగే చిన్నారులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతుంటారు. ఫలితంగా వారు చేయాలనుకున్న వాటిని చేయలేకపోతుంటారు. అంతేకాదు ఒత్తిడి కారణంగా పిల్లల్లోని సృజనాత్మకత సైతం తగ్గిపోతుంటుంది. అందుకే వారు ఎందులో ఆసక్తి కనబరుస్తున్నారో గమనించి అందులో నైపుణ్యం సాధించేలా వారిని ప్రోత్సహించాలి. అప్పుడే వారు ఒత్తిడిని జయించి తమ జీవితానికి చక్కని బాట వేసుకోగలుగుతారు.




స్నేహహస్తాన్ని అందిస్తూ%ా

%పిల్లల నుంచి పెద్దల వరకు స్నేహపూర్వకమైన వాతావరణంలోనే గడపడానికి ఇష్టపడతుంటాం. అయితే అలాంటి వాతావరణం చాలా సందర్భాల్లో తల్లిదండ్రులు, పిల్లల మధ్య ఉండదు. పైగా కొందరు చిన్నారులు తాము ఇలాంటి సమస్య ఎదుర్కొంటున్నామని చెప్పినప్పుడు తల్లిదండ్రులు కసురుతుంటారు. ఫలితంగా చిన్నారులు తమ మనసులోని భావాలను తల్లిదండ్రులతో పంచుకోవడానికి ఇష్టపడరు. ఇలాంటి వాతావరణం కుటుంబ సభ్యుల మధ్య ఉండటం అంత మంచిది కాదు. అందుకే ఇంట్లో ఎప్పుడూ స్నేహపూర్వకమైన, సరదాలతో కూడిన వాతావరణం ఉండేలా తల్లిదండ్రులు చొరవ చూపాలి. అలాగని పూర్తిగా వారికి స్వేచ్ఛనివ్వమని కాదు. వారికి స్నేహహస్తాన్ని అందిస్తూ తప్పు చేస్తున్నప్పుడల్లా హెచ్చరిస్తుండాలి. అప్పుడు చిన్నారులు అన్ని విషయాలు మనతో పంచుకుంటారు. దీనివల్ల వారి వ్యక్తిత్వం, ఆలోచనలు అన్నింటిపై మనకు కూడా పూర్తి అవగాహన ఏర్పడుతుంది. తదనుగుణంగా వారి జీవితాన్ని మలచే అవకాశం ఉంటుంది.

అంతరాలు పెంచొద్దుచాలా కుటుంబాల్లో కనిపించే సమస్య సమానంగా చూడకపోవడం. ముఖ్యంగా ఒకరి కంటే ఎక్కువ మంది పిల్లలున్నప్పుడు ఈ సమస్య ఎదురవుతుంది. ఒకరు బాగా చదువుతున్నారనో, చెప్పిన మాట వింటున్నారనో తల్లిదండ్రులు ఒకరినే ముద్దు చేస్తుంటారు. తనని చూసి నేర్చుకొమ్మని మరొకరికి చెబుతుంటారు. అంతేకాదు.. వారు చేసిన తప్పులని పెద్దగా పట్టించుకోరు. అదే సమయంలో మరో చిన్నారి చిన్న పొరపాటు చేసినా వారిపై విరుచుకు పడిపోతుంటారు. ఇలా చేయడం వల్ల మీ అంతట మీరే తోబుట్టువుల మధ్య అంతరం పెంచినవారవుతారు. పైగా తల్లిదండ్రులపై కూడా చిన్నారుల మనసుల్లో ప్రతికూల భావాలు కలిగే అవకాశం లేకపోలేదు. కనుక ఇద్దరిలోనూ సానుకూల అంశాలను గమనించి వాటిలో మెరుగయ్యేలా ప్రోత్సహించాలి. ప్రతికూల భావాలను తొలగించే ప్రయత్నం చేయాలి.

ముందు మీరు తగ్గించండీ%ఈ రోజుల్లో చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ ఫోన్లను విపరీతంగా ఉపయోగిస్తున్నారు. అయితే చాలా మంది తల్లిదండ్రులు 'మా పిల్లలు నిత్యం మొబైల్ వాడుతున్నారు. దాని వల్ల సరిగా తినడం లేదు, చదువుకోవడం లేదు' అని తెగ కంప్లెయిట్లు ఇస్తుంటారు. అయితే 'యథా రాజా తథా ప్రజా' అన్నట్టు మీరు అదే పనిగా మొబైల్ ఉపయోగిస్తే మీ పిల్లలు కూడా అలాగే చేస్తారు. కాబట్టి పిల్లల ముందు సెల్‌ఫోన్‌ని ఎక్కువగా ఉపయోగించకపోవడమే మంచిది. తల్లిదండ్రులు మొబైల్ ఫోన్లను ఎక్కువగా ఉపయోగించడం వల్ల పిల్లలపై పెట్టే శ్రద్ధ కూడా తగ్గిపోతుందని పలు సర్వేలు చెబుతున్నాయి. కనుక పిల్లల సమక్షంలో సాధ్యమైంతన వరకు మొబైల్‌ని పక్కన పెట్టండి. ఇలా మీరు పాటిస్తూనే వాళ్లు కూడా పాటించేలా చేయండి.

మీరూ పాటిస్తేనే

%చిన్న వయసులోనే చాలా మంది పిల్లలు ఊబకాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. దీనికి ప్రధాన కారణాలు జంక్ ఫుడ్ తినడం, వ్యాయామం చేయకపోవడం. పిల్లలకు ఆకలైందంటే కొంత మంది తల్లులు రెండు నిమిషాల్లో అయిపోతుందిగా అని నూడిల్స్ చేసి పెడుతుంటారు. మరికొంతమంది పిల్లలు వ్యాయామం చేయడానికి బద్ధకిస్తుంటారు. అయితే పిల్లలను వ్యాయామం చేయమని చెప్పి మీరు లేటుగా నిద్ర లేస్తే ఎలాంటి లాభం ఉండదు. కనుక ఆహారం, వ్యాయామం విషయాల్లో పిల్లలకు చెప్పే అలవాట్లు ముందు మీరు ఆచరించి చూపించండి. ఇలా చేయడం వల్ల మిమ్మల్ని చూసి వాళ్లే నెమ్మదిగా అలవాటుపడతారు.